ENADU

25 JUL 2020

**యానాం:** యానాంలో 24 పాజిటివ్ కేసులు వచ్చినట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. పాత రాజీవ్‌నగర్-2, గాంధీనగర్-1, బాలయోగినగర్-3, బెజవాడవీధి-3, గిరియాంపేట-2, సావిత్రినగర్, పిల్లారాయవీధి, ఫెర్రీ రోడ్డు, కొత్తపేట, అయ్యన్ననగర్, విష్ణాలయం వీధి, త్యాగరావీధి, ఎస్‌బీ వీధి, ద్రాక్షారామ రోడ్డు, సిద్ధార్థనగర్, చింతావారివీధి, కామరాజనగర్‌ల్లో ఒక్కో కేసు నమోదయ్యాయన్నారు. యానాం ప్రభుత్వాసుపత్రిలో కొవిడ్ వార్డులోని రోగులకు నాణ్యమైన ఆహారం ఇవ్వట్లేదని ఓ రోగి వాట్సాప్ ద్వారా విడుదల చేసిన వీడియో శుక్రవారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై స్థానిక పరిపాలనాధికారి స్పందించారు. పలువురు రోగులతో స్వయంగా మాట్లాడతే వారు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఎవరికైనా ఇష్టం లేకుంటే ఇళ్లకు వెళ్లవచ్చని, ఆసుపత్రిలో రాజకీయాలు చేయొద్దన్నారు. రోగులకు నాణ్యమైన పోషకాహారం అందించకుంటే ఆందోళన చేస్తామని యానాం భాజపా అధ్యక్షుడు పెమ్మాడి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

**యానాం:** యానాంలో లలితాదేవి, వాసవీ కన్యకాపరమేశ్వరి, శారదాదేవి ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

**యానాం:** యానాంకు చెందిన కాశి ప్రేమ్‌కుమార్ రాసిన కవితకు సూర్యాపేటకు చెందిన పుడమి జాతీయ సాహిత్య సేవావేదిక ద్వితీయ బహుమతి లభించినట్లు వ్యవస్థాపకుడు చిలుములు బాల్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు 5న బహుమతి అందజేస్తామన్నారు.

ANDHRA JYOTHI

25 JUL 2020

## 70లీటర్ల సారా స్వాధీనం

యానాం, జూలై 24: యానాం శివారు సావిత్రినగర్‌లో అక్రమంగా ఉంచిన 70లీటర్ల సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు సావిత్రినగర్‌లో బస్‌స్టాండ్ వెనుక ఉంచిన రెండు సారా టిన్నులను స్వాధీనం చేసుకున్నట్టు ఏఎస్‌ఐ జనిపల్లి సత్యనారాయణ తెలిపారు.

## యానాంలో 24పాజిటివ్ కేసులు

యానాం: యానాం నియోజకవర్గంలో 24 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

SAKSHI

25 JUL 2020

# 24 పాజిటివ్ కేసులు

యానాం: యానాంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. శుక్రవారం కొత్తగా 24 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 109కు చేరింది. ఇందులో బాలయోగి కాలనీకి చెందిన వ్యక్తి, పరంపేటకు చెందిన మహిళ కరోనా పాజిటివ్‌తో మృతి చెందారు. ఐసోలేషన్ వార్డుల్లో చికిత్స పొంది ఆరోగ్యవంతంగా డిశ్చార్జ్ అయిన వారు 35 మంది ఉన్నారని 72 మంది చికిత్స పొందుతున్నారు. ఐసోలేషన్ వార్డులను నూతనంగా మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్‌లోను, మున్సిపల్ కల్యాణమండపంలో పెట్టడంతో అక్కడ సైతం ఐసోలేషన్ వార్డులు ఏర్పాటుచేయడంతో పాజిటివ్ రోగులకు చికిత్స చేస్తున్నట్లు ఆర్‌ఏఓ శివరాజ్‌మీనా తెలిపారు. ఐసోలేషన్‌వార్డుల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు.

**కరోనా నియంత్రణకు చర్యలు**

నియోజకవర్గంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌ఏఓ శివరాజ్‌మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం పుదుచ్చేరి ప్రభుత్వం యానాం ఐసోలేషన్‌వార్డుల్లోని ఒక్కో రోగికి టిఫిన్, భోజనం తదితర వాటికి రోజుకు రూ.220లు ఖర్చు చేస్తుందని ఆ మొత్తం కు సరిపడా పదార్థాలను మాత్రం ఇస్తున్నట్లు తెలిపారు.

**బాధితులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలి**

కరోనా వ్యాధికి గురై యానాం జీజీహెచ్ తదితర ప్రాంతాల్లోని ఐసోలేషన్‌వార్డుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన ఆహారాన్ని అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం యానాం బీజేపీ శాఖ అధ్యక్షుడు పెమ్మాడి దుర్గాప్రసాద్ ఆర్‌ఏఓ శివరాజ్‌మీనాకు విజ్ఞప్తి చేశారు. కరోనా వ్యాధితో చికిత్స పొందుతున్న వారికి వ్యాధి నిరోధక శక్తి పెంపొంది త్వరగా కోలుకునేలా పౌష్టికాహారాన్ని పెట్టాల్సివుందని కాని మెనూలో అటువంటివి ఇవ్వడం లేదంటూ బాధితులనుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఒక వేళ సరియైన ఆహారం పెట్టకపోతే దాని మొత్తం సొమ్మును బాధితులకు ఇస్తే బయటనుంచి రప్పించుకుంటారని సూచించారు.

**కరోనా పరీక్షలు వేగవంతం చేయాలి**

యానాం లో కోవిడ్ పరీక్షలు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఏడీఎంకే యానాం శాఖ కార్యదర్శి మంచాల సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## 70 లీటర్ల సారా స్వాధీనం

**యానాం:** నియోజవర్గ పరిధిలోని సావిత్రినగర్‌లో శుక్రవారం అక్రమంగా నిల్వవుంచిన 70 లీటర్ల సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి సారాని స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఏఎస్సై జనిపల్లి సత్యనారాయణ, కానిస్టేబుల్స్ ధూళిపూడి శివ, శ్రావణి పాల్గొన్నారు.

వార్త

25 JUL 2020

# పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

యానాం, జూలై23, ప్రభాతవార్తః

యానాంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సులలో చేరుటకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టల్ ఎన్.షోలన్ తెలిపారు. ప్రస్తుతం 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్‌ల ప్రక్రియ జురుగుతున్నట్టు తెలిపారు. డిప్లొమో ఇన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి అడ్మిషన్‌లు జరుగుతున్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాల వెబ్‌సైట్‌నుంచి అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసుకోవుచు ్చనని లేదా కళాశాలలో సంబంధిత అప్లికేషన్‌లు నేరుగా పొందవచ్చునని తెలిపారు.ఇతర పూర్తి వివరములకు కళాశాలలోఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్ ౖ ఫోన్ నెం.0884-232190కు ఫోన్ చేసి తెలుసు కోవచ్చునని తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

యానాం, జూలై 23, ప్రభాతవార్తః

యానాంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ కోరు ్సలలో ప్రవేశానికి గాను విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.బి.ఏ (ఎకనామిక్స్),బి.కామ్ (కామర్స్),బి.ఎస్సీ.(మాథమెటిక్స్), ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ అలాగే ఎం.ఏ.(ఎకనామిక్స్), ఎం.కామ్ (కామర్స్), ఎం.ఎస్సీ(కెమిస్ట్రీ) కోర్సులలో చేరుటకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.పిజీ కోర్సులలో చేరగోరు విద్యార్థులు డిగ్రీ చివరి సెమిస్టర్ పరీక్షల ఫలితాల కోసం ఎదురు చూడకుండాదరఖాస్తు చేసుకోవాలని, తుది పరీక్షా ఫలితాలకు లోబడి మొదటి ఐదు సెమిస్టర్‌ల మార్కుల ఆధారంగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత దరఖాస్తులు కళాశాల అన్ని పనిదినములలో పొందవచ్చునన్నారు. దరఖాస్తులు పొందడానికి అలాగే పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 4 తేదీ లోగా కళాశాలలో అందించాలని తెలిపారు. దరఖాస్తులను కళాశాల వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చునని, పూర్తిచేసిన దరఖాస్తులను కళాశాలలో నేరుగా అందించవచ్చునని లేదాపోస్టు లేక కొరియర్ ద్వారా గాని పంపవచ్చు అని తెలిపారు. ఇతర వివరాలకు 0884-2324123, 9704348863 నెంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# యానాంలో 24 పాజిటీవ్ కేసులు

యానాం, జూలై24, ప్రభాతవార్తః

కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో కరోనా వైరస్ పాజిటీవ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. శుక్రవారం 24 కేసులు నమోదు అయినట్టు యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. మొత్తం కేసుల సంఖ్య 107 కాగా 60 యాక్టీవ్ కేసులు ఉన్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 45 మంది వైరస్ నుంచి కోలుకొని డిశ్చార్జి అయ్యారని, ఇద్దరు మృతి చెందినట్టు తెలిపారు. యానాంలో పాజిటీవ్ కేసులు పెరుగుతుండటంతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు స్థానిక మెట్టకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కోవిడ్-19 ఆసుపత్రిగా మార్చి 80 పడకలను సిద్ధం చేసి తగిన ఏర్పాట్లుచేశారు.కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా తెలిపారు.ఇప్పటికే వ్యాపారవేళలను ఉదయం 6 గంటల నుంచి 11 గంటలకు మార్పు చేయడం జరిగిందని, ప్రతీ ఆదివారం పూర్తి లాక్‌డౌన్‌ను అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కంటోన్మెంట్ ఏరియా పరిధిలో ఉన్న ప్రజలు నిబంధనలు పాటించాలని కోరారు.మాస్కులు విధిగా ధరించాలని,అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రాకూడదన్నారు. ఇదిలాఉండగా కరోనా బాధితులకు మెరుగైన వైద్యం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని,పౌష్టికాహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

ANDHRA PRABHA

25 JUL 2020

# ఎల్జీ బేడీ ప్రసంగాన్ని బహిష్కరించిన మంత్రి మల్లాడి



**యానాం, ప్రభన్యూస్ :** పుదుచ్చేరి అసెంబ్లీలో శుక్రవారం లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ బడ్జెట్ ప్రసంగాన్ని ఆరోగ్య మంత్రి మల్లాడి కృష్ణారావుతో పాటు ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. ఎల్జీ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావాల్సివుంది. అయితే బడ్జెట్ గ్రాంట్ల ప్రతిపాదనల ఫైలును ప్రభుత్వం ఆమె వద్దకు పంపించకపోవడంతో అసెంబ్లీలో ప్రసంగం చేయడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో ఆమె ప్రసంగాన్ని రద్దుచేసి బడ్జెట్‌ను సిఎం నారాయణసామి ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు తన ఆమోదం లేదని అది చట్టవిరుద్ధ బడ్జెట్ అంటూ రాజ్ నివాస్ ప్రకటన చేయడంతో రెండవ రోజే సిఎం నారాయణసామి. స్పీకర్ శివకొలిందు లేఖలు వ్రాసి ఆమెను సభనుద్దేశించి ప్రసంగించాలని కోరారు. దానికి ఎల్జీ ఆమోదించి ఆమె ప్రసంగించారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు లక్ష్మీనారాయణ , ఆనందరామన్ , జయమూర్తి వాకౌట్ చేయగా సీనియర్ మంత్రి నమశ్శివాయం సభకు రాలేదు. ఎల్జీ ప్రసంగం ప్రారంభించిన వెంటనే ఎఐఎడిఎంకె ఎ అన్బళగన్ , ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు సభనుంచి బయటకు వచ్చేసారు.

వెలుగు 25 JUL 2020 VELUGU

# యానాంలో 107కి చేరిన కరోనా పాజిటివ్ కేసులు



యానాం, జూలై24(వెలుగు విలేకరి): యానాం నియోజక వర్గంలో శుక్రవారం నమోదైన 24 పాజిటివ్ కేసులతో 107కి చేరినట్లు ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా తెలిపారు. కొత్తగా నమోదైన ప్రాంతాలు జి.ఎం.సి. బాల యోగి నగర్ లో మూడు, ఓల్డ్ రాజీవ్‌నగర్‌లో రెండు, బెజవాడ స్ట్రీట్‌లో మూడు, గిరియాంపేట, పిల్లారాయ వీదిలో రెండేసి చొప్పున కేసులు నమోదయ్యాయి. అయ్యన్ననగర్, గోపాల్‌నగర్, కామరాజ్‌నగర్ కొత్తపేట, ,సుబ్రహ్మణ్య భారతి వీధి, ఫెర్రీ రోడ్డు, చింతా వారి వీధి, సిద్ధార్థనగర్, సావిత్రినగర్, ద్రాక్షారామ రోడ్డు, త్యాగరాయ వీధి, విష్ణాలయం వీధిలలో ఒకటి చొప్పున కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ప్రాంతాలలో కొన్ని ఇప్పటికే కంటెంట్మెంట్ జోన్లుగా చేశామని మిగిలిన కొత్త ప్రాంతాలను కంటైన్మెంట్‌జోన్లుగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు . ఈ ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. కరోనా సోకిన 107మందిలో ఇద్దరు మృతి చెందారని, 45మంది వైరస్ నుండి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారని, 60 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు .వైరస్ నివారణ కొరకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## కరోనా రోగులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

యానాం, జూలై24(వెలుగు విలేకరి): యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా పాజిటివ్ వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం , పౌష్టిక ఆహారమైన ఆహారం అందించాలని పలువురు కోరుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు వాట్సాప్ వీడియో ద్వారా అధికారులు సరైన సదుపాయాలు కల్పించడం లేదని తెలియచేస్తున్నారు. ఈ వీడియోలను చూసిన పలువురు సంబంధిత అధికారులు స్పందించి చికిత్సపొందుతున్న రోగులకు అన్ని సదుపాయాలు కల్పించి మంచి పౌష్టికాహారం ఆహారం అందించి ,మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

# పుదుచ్చేరి అసెంబ్లీలో ప్రసంగించిన గవర్నర్ కిరణ్‌బేడి





యానాం, జూలై24(వెలుగు విలేకరి): 2020 -21 సంవత్సరమునకు పుదుచ్చేరి ప్రభుత్వ వార్షిక బడ్జెట్ అసెంబ్లీ ఆమోదం పొందిన సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగం చేశారు. ఈనెల 20న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేముందు సభను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించాల్సి ఉండగా అనివార్య కారణాల వలన ఆరోజు గవర్నర్ అసెంబ్లీకి రాకపోవడంతో ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే అసెంబ్లీకి రావాలని, సభను ఉద్దేశించి మాట్లాడాలని ముఖ్యమంత్రి, స్పీకర్ వేర్వేరుగా లేఖలు రాయడం తో శుక్రవారం అసెంబ్లీకి వచ్చి సభను ఉద్దేశించి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి ప్రసంగించారు. ఈ సందర్భంగా అసెంబ్లీకి చేరుకున్న గవర్నర్‌కి స్పీకర్ శివ కలందు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్పీకర్ స్వీకరించారు.